క్లుప్తంగా

మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మృతి


భాస్కరయ్య(ఫైల్)

నందలూరు(రాజంపేట) : రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పులిభాస్కరయ్య ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకునిగా పార్టీ కార్యక్రమాల్లో ఆయన చురుగ్గా పాల్గొనేవారు. ఈయన మృతదేహాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, నందలూరు మండలాధ్యక్షుడు మేడా విజయ భాస్కర్‌రెడ్డి సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరితోపాటు నందలూరు మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాజంపేట శాసనసభ్యుడు మేడా మల్లికార్జునరెడ్డి బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

వాకింగ్ ట్రాక్ ఏర్పాటు


ట్రాక్ ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న మార్కెట్ చైర్మన్ వెంకటేశ్వర్లు

రాయచోటిటౌన్ : రాయచోటి పట్టణ పరిధిలోని డైట్ హాస్టల్ ఆవరణలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం ఆయన వాకింగ్ ట్రాక్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు డైట్ హాస్టల్ మైదానంలో విద్యార్థులు, పెద్దలు అందరికీ ఉపయోగపడే విధంగా వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ట్రాక్‌కు ఇరువైపులా లైటింగ్ సీసీ కెమెరాలు, చిన్న పిల్లలకు జిమ్ ఏర్పాటు, పచ్చదనం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు చెప్పారు.

'మనం' సేవలు మరింత విస్తృతం


మనం ట్రస్టు నూతన కార్యవర్గం

రాయచోటి టౌన్ : మనం సేవలను మరింత విస్తృత పరుస్తామని మనం ట్రస్టు నూతన అధ్యక్షులు చింతం రెడ్డిభూషణ్‌రెడ్డి అన్నారు. ఆదివారం 2023–2025 సంవత్సరాలకు నూతన కమిటీ ఏర్పాటు చేశారు. నూతన కమిటీ చైర్మన్‌గా చింతం రెడ్డిభూషణ్‌రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు సామాజిక సేవలు అనేకం నిర్వహించామన్నారు. భవిష్యత్తులో తమ కమిటీ ఆధ్వర్యంలో మరింత విస్తృతంగా పేదలకు సేవలు అందిస్తామని చెప్పారు. ఉపాధ్యక్షులుగా దేవేంద్రరెడ్డి, కార్యదర్శిగా గాజుల మహమ్మద్ హర్షద్, ఉప కార్యదర్శిగా రావూరి ఆంజనేయులు, కోశాధికారిగా కొత్త రెడ్డెయ్య శెట్టి, ఉప కోశాధికారిగా ప్రభాకర్‌రెడ్డి, సభ్యులుగా మోడం రవిశంకర్, మునిపల్లె గంగయ్య, షేక్ అబ్దుల్ రజాక్, కొత్త సురేంద్ర, మారెం వెంకట్రామిరెడ్డిలను ఎన్నుకున్నారు.

జాతరలో ఎద్దుల పోటీలు

గాలివీడు : మండల పరిధిలోని పేరంపల్లి గ్రామం నడిబొడ్డున వెలసిన ఆసర్ల గంగమ్మ జాతరలో ఆదివారం ఎద్దులపోటీలను పేరంపల్లి సర్పంచ్ ఆవుల హరీష్ కుమార్‌రెడ్డి (నానీ) ప్రారంభించారు. ఈ పోటీలో 10 జతల ఎద్లు పాల్గొన్నాయి. మొదటి బహుమతి రూ.30 వేలు, ద్వితీయ బహుమతి రూ.20 వేలు, తృతీయ బహుమతి రూ.10 వేలను విజేత ఎద్దులకు గ్రామ పెద్దలు అందజేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్‌ఐ వెంకట శివప్రసాద్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

వైభవంగా దేవపట్లమ్మ జాతర

సంబేపల్లె : మండల పరిధిలోని దేవపట్ల సమీపంలో కొలువైన శ్రీ దేవపట్లమ్మ జాతర ఆదివారం వైభవంగా జరిగింది. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వివిధ రకాల పుష్పాలతో గర్భగుడిని అలంకరించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. సంతానం కోసం మహిళలు ఆలయ ప్రాంగణంలో వరపడ్డారు. మొక్కులు తీరిన భక్తులు చాందినీబండ్లు కట్టి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు గావించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గంగమ్మకు బోనాల సమర్పణ

లక్కిరెడ్డిపల్లి : మండలంలోని అనంతపురం గ్రామంలో అనంతపురం గంగమ్మ దేవత ఆలయానికి ఆదివారం వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. భక్తుల కోసం ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, ఈఓ రవీంద్రరాజు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అమ్మవారికి మొక్కులు ఉన్న భక్తులు బోనాలు సమర్పించారు. అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణంలో చెరుకులబండ్లు, శీతల పానియాల దుకాణాలు, మిఠాయి దుకాణాలు వెలిశాయి. ఆలయ పూజారులు ఆదిమూలం వంశీయులు భక్తులకు అమ్మవారి దర్శనాన్ని కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రగతి పథం.. సంక్షేమ రాజ్యం

- 'జగనన్నే మా భవిష్యత్తు'కు విశేష స్పందన
- 'మా నమ్మకం నువ్వే జగన్' అంటూ నినదించిన జనం

'జగనన్నే మా భవిష్యత్తు'కు విశేష స్పందన లభిస్తోంది. 'మా నమ్మకం నువ్వే జగన్' అంటూ ప్రజలు పెద్ద ఎత్తున నినదించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతూ, సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని నేతలు తెలిపారు. కావున వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని వారు కోరారు.



నందలూరు మండలంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి, రాయచోటిలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు

నందలూరు (రాజంపేట) : నందలూరు మండలంలోని నల్లతిమ్మాయపల్లెలో ఆదివారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు మేడా విజయభాస్కర్‌రెడ్డి గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. గత టీడీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వం పాలనను పోల్చి చెప్పే కరపత్రాలను అందజేశారు. ప్రజలను ప్రశ్నలు అడిగి అభిప్రాయాలు తెలుసుకొని ప్రజామద్దతు పుస్తకంలో నమోదు చేస్తున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గడికోట ఉషాసుబ్బారెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టరు భువనబోయిన లక్ష్మీనరసయ్య, స్థానిక నాయకులు పాలగిరి మల్లికార్జునరెడ్డి, పణతల రామచంద్ర, యల్లంరాచపల్లె సుబ్బారెడ్డి, జేసీఎస్ మండల సచివాలయాల కన్వీనరు కరీముల్లా, జిల్లా వక్ఫ్‌బోర్డు సెక్రటరీ అమీర్, వైఎస్సార్‌సీపీ నాయకులు నడివీధి సుధాకర్, తుమ్మల శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దవటం : సిద్దవటం దిగువపేటలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. వైఎస్సార్‌సీపీ మండల యూత్ కన్వీనర్ ఆలం క్రిష్ణచైతన్య, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ చింతకుంట రాజశేఖర్‌రెడ్డి, సిద్దవటం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ గోపాలస్వామి, మండల కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయా లేదా అని తెలుసుకున్నారు. ఇంటింటికీ వారి అనుమతితో స్టిక్కర్ అతికించి కరపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం గ్రామ సచివాలయాల కన్వీనర్‌లు కుప్పం వెంకటసుబ్బారెడ్డి, సుబ్బలక్షుమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు రామక్రిష్ణ, హిదయతుల్లా, వి.పుల్లయ్య, ఉమామహేశ్వర్, హసన్, పృథ్వి, సాంబ, మున్నా, నాగార్జున, గ్రామ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వెలుగుపల్లెలో:
సిద్దవటం మండలంలోని మారుమూల గ్రామమైన వెలుగుపల్లెలో గ్రామ సచివాలయ కన్వీనర్ కె.వెంకటసుబ్బారెడ్డి, వైఎస్‌ఆర్‌సీపీ నాయకుడు ఎం.వి.సుబ్బారెడ్డి ఇంటింటికీ తిరిగి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.

రాయచోటి అర్బన్ : పట్టణంలోని 31వ వార్డులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ కౌన్సిలర్ ఆసిఫ్‌అలీఖాన్, వార్డు వలంటీర్లు, గృహసారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంబేపల్లె : మండల పరిధిలోని ఎస్.సోమవరం పంచాయతీలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. మా నమ్మకం నువ్వే జగన్ అంటూ ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని వైఎస్ జగన్ సచివాలయ వ్యవస్థ ద్వారా తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చిదంబరంరెడ్డి, మండల కన్వీనర్ ఉదయకుమార్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రవీంద్ర నాయుడు, మాజీ సర్పంచ్ పాలవెంకటరమణ, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె : మండల పరిధిలోని చెన్నరాజుపోడు గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ సుంకేశుల రఫీ, మాజీ సింగల్ విండో అధ్యక్షులు టంగుటూరు కృష్ణారెడ్డి, సర్పంచ్ ఇబ్రహీం, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పెద్దఓరంపాడులో..
మండల పరిధిలోని పెద్దఓరంపాడు గ్రామంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్ ఏ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు చెర్లోపల్లిలో..
ఒంటిమిట్ట: మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో సోమవారం జరగనున్న 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమానికి రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి హాజరు కానున్నట్లు ఎమ్మెల్యే పరిపాలన భవనం నుంచి పత్రిక ప్రకటన విడుదల చేశారు. సాయంకాలం 4:30 గంటలకు కార్యక్రమం నిర్వహిస్తారని పేర్కొన్నారు. అనంతరం సాయంకాలం 6 గంటలకు మండల పరిధిలోని రాచపల్లిలో రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ఇఫ్తార్ విందులో వారు పాల్గొంటారని వివరించారు.


సంబేపల్లె మండలంలో స్టిక్కర్లు చూపిస్తున్న డీసీఎంఎస్ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి


ఓబులవారిపల్లె మండలం చెన్నరాజుపోడులో ప్రభుత్వ పథకాలపై వివరిస్తున్న సాయికిషోర్‌రెడ్డి


సిద్దవటంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పారిశుధ్య పనులు

రాయచోటి : స్థానిక కొత్తపేట రోడ్డులోని డ్రైనేజీ కాలువలో పారిశుధ్య పనులు చేపట్టారు. రాయచోటి మునిసిపాలిటీ పరిధిలోని కొత్తపేట మార్గం బాలాజీ స్కూల్ సమీపంలో డ్రైనేజీ నీరు ఉప్పొంగి రోడ్డుపై ప్రవహిస్తుండేది. దీంతో వాహనదారులు, పాదచారులు, సమీపంలో నివాసమున్న ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. కాలువ తూముకు అడ్డుపడిన చెత్తను తొలగించకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని స్థానికులు శనివారం సాయంత్రం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించారు. కాలువను శుభ్రం చేయించాలని మునిసిపల్ కమిషనర్ గంగాప్రసాద్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. వెంటనే శనివారం రాత్రి కాలువను శుభ్రం చేసి మురుగునీరు రోడ్డు పైకి రాకుండా చర్యలు చేపట్టారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ మృతి


కృష్ణసాయి(ఫైల్)

ఓబులవారిపల్లె : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్ కృష్ణసాయి(59) ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆరోగ్యం క్షీణించడంతో చెన్నై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. తిరుపతిలో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రిన్సిపల్ మరణంపై కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సంతాపం వ్యక్తం చేశారు.

వైరస్‌పై అప్రమత్తంగా ఉండాలి

నందలూరు(రాజంపేట): వైరస్ గురించి అప్రమత్తంగా ఉండాలని జేవీవీ జిల్లా అధ్యక్షుడు, ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ రాఫ్‌బాషా అన్నారు. ఆదివారం నందలూరు జెడ్పీ హైస్కూల్‌లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాగ్రత్తలు తీసుకుందాం.. ఆరోగ్యంగా ఉందాం అనే కరపత్రాలను విడుదల చేశామన్నారు. కరోనా తరహాలో హెచ్3ఎన్2 ఇన్‌ఫ్లుయెంజా అనే వైరస్ వ్యాప్తి చెందుతోందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివకుమార్‌రెడ్డి, సరోజిదేవి, కొండమూర్తి, పుణ్యవతి, చక్రపాణి, వరప్రసాద్, రాగసుధ, రామకృష్ణ, సురేష్, శివయ్య, నాన్ టీచింగ్ సిబ్బంది అంజనా, ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్


ఓబులవారిపల్లెలో ప్రార్థనలు నిర్వహిస్తున్న క్రైస్తవులు, (ఇన్‌సెట్) చర్చిలో ఉపన్యసిస్తున్న పాస్టర్ భర్నబాస్

రాజంపేట టౌన్ : రాజంపేట క్లస్టర్ పరిధిలోని రాజంపేట, రాయచోటి, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లో ఆదివారం ఈస్టర్‌ను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాజంపేటలో విశ్వాసులు, క్రైస్తవులు వేకువజామునే తమ కుటుంబ సభ్యుల సమాధుల వద్ద కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేశారు. అనంతరం చర్చిల్లో చేపట్టిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసుప్రభువు పునరుత్థానం గురించి సంఘ కాపర్లు తెలియజేశారు.

రాయచోటి టౌన్ : రాయచోటి పట్టణ పరిధిలోని చర్చిలలో ఈస్టర్‌ను ఘనంగా నిర్వహించారు. ఎస్‌టీ పాల్ పాల్స్ లూథరన్ చర్చి పాస్టర్ రెవరెండ్ కె.జ్ఞాన ప్రకాష్, ఏ వెంజెలిస్టు జి. చిట్టిబాబు, పీసీసీ వర్గం చర్చి పెద్దలు చర్చి యూత్ పెద్దల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె : మండల వ్యాప్తంగా ప్రార్థనా మందిరాలలో మంగంపేట మన్నా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ భర్నబాస్ ఈస్టర్ ప్రాముఖ్యత గురించి వివరించారు. భక్తులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో క్రైస్తవులు పాల్గొన్నారు.


రాజంపేటలో ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు, విశ్వాసులు



రాజంపేటలో ప్రసంగిస్తున్న పాస్టర్ విశ్వప్రసాద్


రాయచోటిలో సందేశమిస్తున్న పాస్టర్ జ్ఞాన ప్రకాష్

ముస్లింలకు ఇఫ్తార్ విందు


ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్న కొల్లం గంగిరెడ్డి

రైల్వేకోడూరు : నియోజకవర్గంలో రంజాన్ మాసం ఉపావాస దీక్షలు చేస్తున్న ముస్లింలకు ఆదివారం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, ముద్దా బాబుల్‌రెడ్డిలు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పట్టణంలోని సునీల్ ఆయిల్ మిల్లు మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముస్లింలు పెద్ద ఎత్తున వచ్చారు. అనంతరం జామీయా మసీదులో ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలో ఏడు మసీదులకు గాను 50 బస్తాలు బియ్యం పంపిణీ చేసి, రెండు వేల మందికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి, స్వీట్‌లు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి మాట్లాడుతూ హిందు ముస్లింల ఐకమత్యానికి, సోదర భావానికి రంజాన్ మాసం, ఇఫ్తార్ విందులు ప్రతీకగా నిలుస్తామని అన్నారు. కులమతలకు అతీతంగా హిందువులు ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి మత సామరస్యాన్ని చాటాలని తెలిపారు. ప్రతి పండుగకు పరస్పర సహకారం అందించుకోవాలని అన్నారు. విందులో స్వయంగా వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం ముస్లిం మత పెద్దలను సన్మానించి వారికి రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సీడీ నాగేంద్ర, చెవ్వూ శ్రీనివాసులురెడ్డి, ఉప సర్పంచ్ తోట శివసాయి, ఓజీ శ్రీనివాసులరెడ్డి, ముద్దా రంజిత్‌రెడ్డి, సీహెచ్ రమేష్, వైఎస్ అన్వర్ బాషా, ఆదాం సాహెబ్, గౌస్, సుంకేసుల రఫీ, ముజీబ్, సీ శివరామరాజు, వైఎస్ కరీముల్లా, డాక్టర్ అయూబ్ ఖాన్, ఐదు మండలాల నుంచి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'వాకపల్లె' కేసును పునర్విచారణ జరపాలి


మాట్లాడుతున్న పౌరహక్కుల సంఘం, చైతన్య మహిళా సంఘం నేతలు

రాయచోటి అర్బన్ : వాకపల్లె కేసును ప్రభుత్వం ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా పునర్విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మనోహర్‌రెడ్డి, ఆర్.రవిశంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా వాకపల్లెపై 2007 ఆగస్టు 20న గ్రేహౌండ్స్ పోలీసులు దాడి చేసి ఆదివాసీ మహిళలపై సామూహిక అత్యాచారం జరిపారని ఆరోపించారు. ఈ సంఘటన అప్పట్లో సంచలనం సృష్టించడంతో అప్పటి హోంమంత్రి జానారెడ్డితోపాటు పోలీసు ఉన్నతాధికారులు సైతం అత్యాచారం జరగలేదని, ఇదంతా మావోయిస్టుల అసత్య ప్రచారమని ప్రకటించడం జరిగిందన్నారు. ఆదివాసీ మహిళలు 16 ఏళ్లుగా న్యాయపోరాటం చేశారని తెలిపారు. ఎలాంటి ఆధారాలు లభించని కారణంగా కేసు కొట్టి వేస్తున్నట్లు కోర్టు ప్రకటించడం బాధాకరమన్నారు. అధికారులు సరిగా దర్యాప్తు చేపట్టని కారణంగానే ఇలా జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో ఏపీసీఎల్‌సీ జిల్లా సహాయ కార్యదర్శి పి. రవిశంకర్, చైతన్యమహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఝాన్సీలక్ష్మి, దళిత నేత కె.శ్రీనివాసులు పాల్గొన్నారు.

దేశానికి రైతే వెన్నముక


రాయచోటి టౌన్: రైతులను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

రాయచోటి టౌన్ : దేశానికి రైతే వెన్నముక అని రాయచోటి బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ అరమాటి శివగంగిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన తన కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి రూరల్ పరిధిలోని నక్కావాండ్లపల్లెలో వ్యవసాయంలో విశేష ప్రతిభ కనబరిచిన రైతులను సన్మానించారు. చిరుధాన్యాల ఆవశ్యకతను రైతులు, ప్రజలకు వివరించి చెప్పారు. కార్యక్రమంలో రాయచోటి అర్చకులు వెంకట్రామరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, చిన్నమండెం అధ్యక్షులు జయశంకర్, అన్నమయ్య జిల్లా మోర్చా ఉపాధ్యక్షులు నాగభూషణం, మండల కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రామచంద్ర, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

లక్కిరెడ్డిపల్లి : మండల పరిధిలోని గద్దగుండ్ల రాచపల్లిలో ఆదివారం ఉదయం భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జానం బాలాజీ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు వెంకట్రామరాజు అధ్యక్షతన ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వెంకట్రామరాజు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు రైతులకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరాజు, జిల్లా కార్యదర్శి ఆనంద గజపతి రాజు, మాదా రమేష్ రెడ్డి, చెన్న కృష్ణయ్య, చెంచర్ల ఆంజనేయులు, షేక్ ఫయాద్ బాష, నాగముని, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధరలతో రైతులకు తోడుగా జగన్ ప్రభుత్వం: ఎమ్మెల్యే గడికోట


ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి: రైతన్నలు పండిస్తున్న పంటలకు మెరుగైన గిట్టుబాటు ధరలను కల్పిస్తూ వారికి తోడుగా జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం నిలుస్తోందని వైఎస్సార్ సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో చంద్రబాబు ఎన్నికల సమయంలో రైతుల రుణాలు, బంగారు రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాకా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతన్నలను నిలువునా మోసం చేశారన్నారు. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతులకు పెట్టుబడి కింద ఏడాదికి రూ. 12500లు చొప్పున నాలుగేళ్లు అందజేస్తామని చెప్పారన్నారు. అధికారంలోకి వచ్చాక చెప్పిన మాటకన్నా మిన్నగా ఏడాదికి రూ. 13500లు చొప్పున ఐదేళ్లపాటు రూ. 67,500లను పెట్టుబడి నిధిగా అందజేస్తున్నారని వివరించారు, కౌలు రైతులకు కూడా పెట్టుబడి సాయాన్ని అందిస్తూ అండగా నిలిచారన్నారు. గతంలో వరిధాన్యం ధర రూ. 1600లుపైగా ఉందని, జలకర మసూర రకం కూడా రూ. 2 వేలకు అమ్ముకుంటున్నారని, 42 కేజీల వేరుశనగ బస్తా గతంలో రూ. 1700లు నుంచి 2 వేలు ఉండేదని, ప్రస్తుతం నారాయణి, లేపాక్షి కాయలను రూ. 3 వేలకుపైగా రైతులు అమ్ముకోగలుగుతున్నారంటే ఈ ప్రభుత్వం తీసుకున్న చర్యలవల్లే సాధ్యమైందన్నారు. ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలను ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసి అందులో ఒక అధికారిని నియమించిందన్నారు. రైతులు పండించిన వరి, వేరుశనగ పంటలను అమ్ముకునే విషయంలో గిట్టుబాటు ధర లేకుంటే తమ దృష్టికి తెస్తే వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వమే గిట్టుబాటు ధరలతో కొనుగోలు చేసేలా కృషి చేస్తామన్నారు. చంద్రబాబు మొత్తం 14 ఏళ్ల పాలనలో 12 ఏళ్లపాటు తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయని గుర్తు చేశారు. దివంగత సీఎం వైఎస్సార్ ఐదేళ్ల పాలనలోనూ, ప్రస్తుతం జగనన్న నాలుగేళ్ల పాలనలో సమృద్ధిగా వర్షాలు పడ్డాయంటే మంచి పాలనకు సంకేతంగా అర్థమవుతోందన్నారు. నివార్ తుఫాన్‌తో పంటలు దెబ్బతింటే చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాయచోటి నియోజకవర్గానికి రూ. 50 కోట్ల మేర పరిహారం అందించి రైతులకు అండగా నిలవడం గొప్ప విషయమని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

పంటలకు జీవామృతం మేలు


రైతులకు సూచనలు ఉన్న పోస్టర్‌ను చూపుతున్న బీఎస్సీ విద్యార్థులు

రాయచోటి టౌన్ : అధిక దిగుబడులకు, మేలైన పంటలకు జీవామృతమే మేలని ఒడిస్సా రాష్ట్రం సెంచూరియన్ యూనివర్సిటీ అగ్రికల్చర్ బీఎస్సీ విద్యార్థులు రైతులకు సూచించారు. ఆదివారం వారు రాయచోటి రూరల్ పరిధిలోని యండపల్లెలోని బోయపల్లెలో వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఇదే ప్రాంతానికి చెందిన తాము ఒడిస్సా యూనివర్సిటీలో అగ్రికల్చర్ బీఎస్సీ చదువుతున్నామని తెలిపారు. తమ అధ్యాపకులు, ఆ ప్రాంతంలోని రైతుల వ్యవసాయ మెలకలు చూసిన తరువాత జీవామృతంతో అధిక దిగుబడలు సాధించడంతో ఎలాంటి క్రిమిసంహార మందులు లేకుండా లాభసాటి పంటలు పండిస్తున్నారని తెలిపారు. అలాంటి వ్యవసాయం మనం కూడా చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు కౌశిక్ రెడ్డి, చైతన్య, విష్ణు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలు తినండి.. చింతలేకుండా జీవించండి

రామాపురం : చిరుధాన్యాలు తిని చింత లేకుండా జీవించాలని ఉత్తమ మహిళా రైతు సూరం శ్రీదేవి అన్నారు. ఆదివారం మండలంలోని రాచపల్లె గ్రామం ఎగువ ఉప్పరపల్లెలో సాగు చేసిన రాగి పంటను ఆమె పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిరుధాన్యాల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తోందని తెలిపారు. కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రైతు శ్రీనివాసులు, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు చంద్ర రాజేశ్వరరావు

రాయచోటి అర్బన్ : సీపీఐ జాతీయ మాజీ కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు ఆదర్శప్రాయుడని ఆ పార్టీ రాయచోటి కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, మహిళా సమైఖ్య నాయకురాలు సుమిత్ర అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆదివారం చంద్ర రాజేశ్వరరావు 29వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నేత వెంకటేష్, మహిళా సమైఖ్య నేతలు సునీత, అరుణ, సుబ్బమ్మ, సంపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

రామాపురం : గతంలో అనారోగ్యానికి గురై స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న నల్లగుట్టపల్లి గ్రామంలోని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ వెంకటేష్‌ను మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.